



<u>**ORGAN DONATION PROGRAMME**</u>

On the occasion of World Red Cross day, NSS units in collaboration with Indian Red Cross society organised **awareness programme on organ donation** on 8.5.2024 . Dr.G.Samaram, Chairman, Indian Red Cross Society, NTR district is the Chief Speaker of this programme. In his message he created awareness on organ donation and eye donation. With his inspirational speech , Principal Dr.V.Narayana Rao , Programme officers Sri D.Pavan kumar , Sri J.Srinivas rao and nearly 20 students registered for organ donation . Dr.V.Narayana Rao, Principal stated that it is the responsibility of every citizen to help others in the form of organ donation. At the end of the programme Principal and NSS units felicitated the chief guest. Indian Red Cross society members felicitated Dr.V.Narayana Rao .











Indian Red Cross Society
NTR DISTRICT
WORLD RED CROSS D
08-05-2024
The Theme: Keeping Humanity Alive
GPS Map Camera
Vijayawada, Andhra Pradesh, India
9-42-106, Kummaripalem, Vinchipeta, Vijayawada, Andhra Pradesh 520001, India
Lat 16.524075°
Long 80.612352°
08/05/24 11:16 AM GMT +05:30
Google






Indian Red Cross Society

# APPRECIATIONS TO STUDENTS FOR ORGAN DONATION PLEDGE







**PAPER CUTTINGS**

ABN ఆంధ్రజ్యోతి

## మహాదానం నేత్రదానం : డాక్టర్ సమరం



మాట్లాడుతున్న డాక్టర్ సమరం

**వన్‌టౌన్, మే 8:** నేత్రదానం సర్వోన్నతమైనదని, నేత్రదానం ద్వారా మరొకరికి కంటి వెలుగును ఇవ్వవచ్చునని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సమరం అన్నారు. బుధవారం కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్‌విభాగాల ఆధ్వర్యంలో అవయవ దానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. మూఢనమ్మకాలు, గుడ్డి విశ్వాసాల కారణంగా అవయవదానం చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. మనం మరణించిన తరువాత కళ్లను దానం చేయడం ద్వారా ఎంతోమంది అంధులకు చూపు ప్రసాదించవచ్చునని చెప్పారు. అవయవదానాన్ని ప్రోత్సహించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షత వహించారు. ప్రాజెక్ట్ అధికారులు డి.పవన్‌కుమార్, ఎన్.సాంబశివరావు, శాంతిబాబు, కల్మబేగం తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

## అవయవదానంపై అవగాహన అవసరం




కేబీఎన్ కాలేజీలో మాట్లాడుతున్న డాక్టర్ సమరం

**వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):** అవయవదానంపై అవగాహన అవసరమని రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి.సమరం అన్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకరపర్తి భావనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం విభాగాల ఆధ్వర్యంలో అవయవదానంపై అవగాహన కార్యక్రమాన్ని ఆ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ సమరం మాట్లాడుతూ.. అవయవదానం మహాదానమని చెప్పారు. అవయవదానంపై అవగాహన లేకపోవడంతో ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రధానంగా నేత్రదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. మన దేశంలోనే 15 మిలియన్ల అంధులు, 30 మిలియన్ల మంది సరైన కంటిచూపు లేని వారు ఉన్నారన్నారు. నిత్యం అనేక వేల మంది మృత్యువాత పడుతున్నారని తెలిపారు. అనేక మూఢ నమ్మకాలు, అంధ విశ్వాసుల కారణంగా అవయవ దానం చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. మనం మరణించిన తర్వాత మన కళ్లను దానం చేయడం ద్వారా ఎంతో మంది అంధులకు చూపు ప్రసాదించిన వారమవుతామని చెప్పారు. అవయవ దానాన్ని అందరూ ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షత వహించారు. పీఓలు డి.పవన్‌కుమార్, ఎస్.సాంబశివరావు, శాంతిబాబు, కల్మాబేగం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

09/05/2024 | Vijayawada(Vijayawada Central) | Page : 9
Source : https://epaper.sakshi.com/

# అవయవదానంపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న డాక్టర్ సమరం, వేదికపై ప్రిన్సిపల్ నారాయణరావు, తదితరులు

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** అవయవ దానంపై ప్రతి పౌరుడు అవగాహన పెంచుకోవాలని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి.సమరం అన్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా కొత్తపేట కేబీఎన్ కళాశాల ఎన్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవయవదానంపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిత్యం వందల సంఖ్యలో మృత్యువాత పడుతున్నప్పటికీ అవయవదానం చేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వి.నారాయణరావు, ఎన్ఎస్ఎస్ అధికారులు డి.పవన్‌కుమార్, ఎన్.సాంబశివరావు, శాంతిబాబు, కల్మబేగం తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

## అవయవ దానంపై అవగాహన పెరగాలి

విజయవాడ,మే 8(ప్రభ న్యూస్): అవయవదానంపై ప్రజలు మరింత అవగాహన పెరగాలని రెడ్‌క్రాస్ సోసైటీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జీ సమరం అన్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకరపర్తి భావనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం విభాగాల ఆధ్వర్యంలో అవయువదానంపై అవగాహనా కార్యక్రమాన్ని ఆ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ సమరం మాట్లాడుతూ అవయువదానంపై అవగాహన లేకపోవటంతో ప్రపంచ వ్యాపితంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రధానంగా నేత్రదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఒక భారతదేశంలోనే 15 మిలియన్ల అంధులు, 30 మిలియన్ల మంది సరైన కంటిచూపు లేని వారు ఉన్నారన్నారు. నిత్యం అనేక వేల మంది మృత్యువాత పడుతున్నారని చెప్పారు. అనేక మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాల కారణంగా అవయవదానం చేయటానికి ముందుకు రావటం లేదన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించిన పీవోలు డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు, శాంతిబాబు, కల్మబేగం తదితరులు పాల్గొన్నారు.

09/05/2024 | Vijayawada | Page : 20
Source : http://epaper.prabhanews.com/

## అవయవదానంపై అవగాహన పెరగాలి




మాట్లాడుతున్న డాక్టర్ జి. సమరం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** అవయవదానంపై ప్రజలు మరింత అవగాహన పెరగాలని రెడ్‌క్రాస్ సోసైటీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జీ సమరం అన్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాకరపర్తి భావనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం విభాగాల ఆధ్వర్యంలో అవయువదానంపై అవగాహనా కార్యక్రమాన్ని ఆ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ సమరం మాట్లాడుతూ అవయువదానంపై అవగాహన లేకపోవటంతో ప్రపంచ వ్యాపితంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రధానంగా నేత్రదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఒక భారతదేశంలోనే 15 మిలియన్ల అంధులు, 30 మిలియన్ల మంది సరైన కంటిచూపు లేని వారు ఉన్నారన్నారు. మనం మరణించిన తరువాత మన కళ్లను దానం చేయటం ద్వారా ఎంతో మంది అంధులకు చూపు ప్రసాధించిన వారమవుతామని వివరించారు. ఆ విధమైన అవయవదానాన్ని ప్రొత్సాహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు అధ్యక్షత వహించిన పీవోలు డీ పవన్‌కుమార్, ఎన్ సాంబశివరావు, శాంతిబాబు, కల్మబేగం తదితరులు పాల్గొన్నారు.